


# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

బుధవారం 11 ఫిబ్రవరి 2026 - పేజీలు 11


# ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్

## ర్యాలీకి పక్కా ఏర్పాట్లు చేయాలి



- రెండు తెలుగు రాష్ట్రాల పురుష అభ్యర్థులకు అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ

- 16వ తేదీ అర్ధరాత్రి నుండి రిక్రూట్మెంట్ ప్రక్రియ ప్రారంభం

ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ రజత్ సువర్ణ మాట్లాడుతూ ఫిబ్రవరిలో 17వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 16వ తేదీ అర్ధ రాత్రి 12 గంటల నుండి ప్రారంభం అవుతుందన్నారు. అభ్యర్థులు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు.

03

## జాబ్ మేళ పోస్టర్‌ను విడుదల చేసిన కలెక్టర్

- 13వ తేదీన మంగళగిరిలో జాబ్ మేళా

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** మంగళగిరిలో ఈ నెల 13వ తేదీన నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. జాబ్ మేళా పోస్టర్ ను మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సౌజన్యంతో మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి, మంగళగిరి నియోజకవర్గం శాసన సభ్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో మంగళగిరి వెజిటబుల్ మార్కెట్ దగ్గర ఉన్న వి.టి.జి.ఎం - ఐ.వి.టి.ఆర్ డిగ్రీ కళాశాలలో 13వ తేదీన జాబ్ మేళా జరుగుతుందన్నారు. జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 15 కంపెనీలు పాల్గొంటున్నాయని, 597 ఉద్యోగ అవకాశాలు

మిగతా 3 లో..



## అంతిమ ఘట్టం.. అమోఘమైన ఉత్సాహం

గుంటూరులో ముగిసిన 'భారత రంగ్' అంతర్జాతీయ నాటక సంబరాలు

8 లో

## ప్రతి మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

3 లో

## బాధ్యతాయుత జర్నలిజంతో ప్రజాస్వామ్యానికి బలం

### జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** సమాజంలో ప్రజాభిప్రాయ నిర్మాణం, ప్రజాస్వా మ్య విలువల పరిరక్షణ, ప్రభుత్వ ప్రజల మధ్య అను సంధానంగా మీడియా కీలక పాత్ర పోషి స్తోందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పేర్కొన్నారు. బాధ్యతాయుతమై న జర్నలిజం ద్వారా సమా జంలో అవగాహన పెంపొందడంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్ర మాలు ప్రజల వరకు వేగంగా చేరుతున్నాయని తెలిపారు. జర్నలిస్టు ల సంక్షేమం, భద్రత, వృత్తిపర మైన గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. మంగళవారం పల్నాడు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం నరసరావుపేట కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో కమిటీ అజెండా అంశాలు, మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025కు సంబంధించిన ముఖ్యాంశాలను జిల్లా సమాచార & పౌర సంబంధాల అధికారి దీప్తి కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా సమాజాన్ని సరైన దిశలో

మిగతా 3 లో..

## యాజమాన్యం మొండి వైఖరి ప్రదర్శిస్తుంది పోలీసులచే భయపెట్టిస్తుంది




ఫ్యాక్టరీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

-సాగర్ సిమెంట్స్ కార్మికుల ఆవేదన

-రెండో రోజు కొనసాగుతున్న కార్మికుల నిరసన

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడు శివారు లో గల సాగర్ సిమెంట్ కర్మాగారం లో సివిల్, కాంట్రాక్ట్ కార్మికుల నిరసన కార్యక్రమం మంగళవారం రెండవ రోజు కొనసాగింది.వేతనాలు పెంచాలంటూ సోమవారం ఆకస్మాత్తుగా విధులు బహిష్కరించి మెరుపు సమ్మె చేపట్టి ఫ్యాక్టరీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన కాంట్రాక్ట్, సివిల్ కార్మికులు రెండో రోజు తమ నిరసనను కొనసాగిస్తున్నారు.ఆంధ్రా సిమెంట్ లిమిటెడ్ కంపెనీ ని జేపీ యాజమాన్యం నుంచి టేకోవర్ చేసి మూడేళ్లు దాటిన ఫ్యాక్టరీ లో పనిచేసే సివిల్, కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్క రూపాయి కూడా వేతనం పెంచలేదని ఆరోపించారు. ప్రస్తుతం మార్కెట్ లో నిత్యావసర సరుకుల ధరలను

3 లో



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవా ట్రస్ట్ సేవలు భేష్

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్

03

మంగళగిరి, మేజర్ న్యూస్: ఉండవల్లిలోని రాష్ట్ర ఐటి, విద్యాశాఖల మంత్రివర్యులు నారా లోకేష్ నివాసంలో మంగళవారం మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవా ట్రస్ట్ ప్రతినిధులు మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి

# ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనలిటిక్స్ శిక్షణా కార్యక్రమం




**మేడికొండూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పేరేచర్ల సమీపంలోని ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డేటా అనలిటిక్స్ శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసీటీ అకాడమీ రాష్ట్ర కోఆర్డినేటర్ డా. ఎస్. దినకర్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ డి. ప్రశాంత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. డోలా సంజయ్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ డి. కోటేశ్వర రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా. ఎస్. దినకర్ రెడ్డి మాట్లాడుతూ, ఐసీటీ అకాడమీ ద్వారా ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో అందిస్తున్న డేటా అనలిటిక్స్ శిక్షణ ద్వారా విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సంపాదించగలరని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాల మరియు ఐసీటీ అకాడమీ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నా మన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. డోలా సంజయ్ మాట్లాడుతూ, తమ కళాశాలలో విద్యార్థులకు మొదటి సంవత్సరం నుంచే ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతున్నాయని, నూటికి నూరు శాతం ఉపాధి కల్పన లక్ష్యంగా కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల విభాగాధిపతులు, అధ్యాపకులు, బోదనాబాధనేతర సిబ్బంది మరియు కళాశాల ఏఓ సీతారామయ్య పాల్గొన్నారు. కార్యక్రమం పట్ల కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ తిలక్ బాబు పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రంలో మలేరియా నివేదికలు పరిశీలన



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పినపాడు, మారీస్ పేట పట్టణఆరోగ్యకేంద్రంలో సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తల సంవత్సర నివేదిక లను పరిశీలించి సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్ర మం పిహెచ్ సి వైద్యాధికారి పరిశపోగు హనోక్ బాబు, డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఇంటింటి తిరుగుతూ కీటక జనిత వ్యాధులపై విస్తృత ప్రచారం చేయాలని యుఎల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి తెలియజేశారు. నీటి నిల్వలు లేకుండా చూడాలని, దోమల వల్ల వచ్చే వ్యాధులపై మలేరియా పైలేరియా చికెన్ గున్యా డెంగ్యూ వాపు వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ దీపాల శ్రీనివాసరావు, స్త్రీ పర్యవేక్షకులు, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు గ్రామాలలో పొలం తెలుస్తుంది కార్యక్రమం

- మొక్కజొన్న, తెల్ల జొన్న పైరులో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి
- మండల వ్యవసాయ అధికారి ఆర్. వెంకటేశ్వరావు



**పొన్నూరు, మేజర్ న్యూస్:** పొన్నూరు మండలము పచ్చలతాడిపర్రు, కట్టెంపూడి గ్రామముల నందు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మండల వ్యవసాయ అధికారి ఆర్. వెంకటేశ్వరావు పాల్గొని రైతులతో మాట్లాడుతు ప్రస్తుతము మొక్కజొన్న, తెల్ల జొన్న పైరులలో కలుపు నివారణ, సస్య రక్షణ చర్యలు గురించి రైతులకు వివరించారు . కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజొయెట్ 100 గ్రాములు లేదా కొరజాన్ 80 యం యల్ ఎకరానికి పిచికారి చేయాలి అన్నారు.. రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకొనవలెనని సూచించారు . వ్యవసాయ సహాయకులను సంప్రదించి తాము సాగు చేసిన పంట వివరములు నమోదు చేయించుకోనవలెనని కోరారు . రైతులు ఎపియఫ్ఆర్ క్రింద నమోదు చేయించుకొవాలని కోరారు. దీని ద్వారా వ్యవసాయ శాఖ ద్వారా అమలవుచ్చున్న పథకములు, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పొందటకు అర్హులుగా ఉంటారని అన్నారు. కిసాన్ డ్రోన్లు ద్వారా మొక్కజొన్న, జొన్న పంటలలో పురుగు మందుల పిచికారి కొరకు ఎపిఎఐయంయస్ ఎపిపి నందు నమోదు చేసుకొని దాని ద్వారా డ్రోన్ సేవలను పొందవచ్చునని సూచించారు. మండలము నందు వడ్డీముక్కల, బ్రాహ్మణ కోడూరు, సీతారామపురం, మాచవరం గ్రామముల నందు డ్రోన్ సేవలో అందుబాటులో ఉన్నవని తెలిపారు . ఈ కార్యక్రమము నందు వ్యవసాయం విస్తరణ అధికారి గ్రేడ్ 1 ఐ శ్రీకాంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు వి. వాసవి శ్రీ, సిహెచ్ రూప, జాన్, యంపిఇఓ ఎస్ సురేష్ బాబు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కమనీయంగా.. లక్ష్మీనృసింహుని కల్యాణం

–మట్టపల్లి శ్రీ లక్ష్మీ నృసింహ ఆలయానికి పోటెత్తిన భక్తులు


స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్న పౌరోహితులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పవిత్ర కృష్ణా నది తీరాన రెండు రాష్ట్రాల నడుమ పల్నాడు జిల్లా తంగెడ అవలి ఒడ్డున స్వయంభువుగా వెలసిన శ్రీలక్ష్మీనృసింహుని నిత్య కళ్యాణ శుభఘడియల్లో శ్రీస్వామి పరిణయోత్స వాన్ని మంగళవారం మట్టపల్లిలో శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతంగా వైకుంఠవాసుడు గరుడ వాహనంపై విహరిస్తూ భక్తజనులకు దర్శ నమిచ్చాడు. తొలుత స్వయంభువుని సన్నిధిలో ఆధ్యాత్మిక పర్వాలు, ఆర్జిత సేవలు జరిగాయి. మూలవరులకు పంచా మృతాలతో అభిషేకాలు, క్షేత్రపాలకుడు పవన సుతునికి సహస్ర నాగవల్లీదళార్చన అర్చక పౌరోహితులు ఫణిభూషణామంగాచార్యులు పద్మనాభచార్యులు మార్తి నరసింహ మూర్తి జానపాటి సీతారామశర్మ నిర్వహించారు. శ్రీస్వామి దర్శనం కోసం తీర్థజనులు ఉదయం నుంచే క్యూలైన్లలో బారులు తీరారు. ఆలయం లో స్వామి వారి కళ్యాణం కోసం ఛైర్మన్ చెన్నూరు మట్టపల్లిరావు, ఈవో జ్యోతి ఏర్పాట్ల ను పరిశీలించారు.

## కోటప్పకొండలో శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్న జనసేన నాయకులు

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట కూటమి ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు ఆహ్వానం మేరకు కోటప్పకొండ లోని వినాయకుని గుడి పక్కన చెరువు కట్ట దగ్గర స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా చెత్త గడ్డి లేకుండా ఏరియాను శుభ్రం చేయటం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో టెంపుల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు కూటమి నాయకులు, మరియు జనసేన నాయ కులు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అద్దేపల్లి ఆనందబాబు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బెల్లంకొండ అనిల్, నరసరావుపేట మండల అధ్యక్షులు కిష్టం శెట్టి గోవిందరావు, పల్నాడు జిల్లా హాస్పిటల్ అభివృద్ధి సభ్యులు మిరియాల వెంకటసుబ్బమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి గుప్తా శ్రీకాంత్, జనసేన యూత్ ఉల్లి చంటి, బీమా సాంబయ్య, మండల నాయకులు నాగేశ్వరరావు, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.






## రాజకీయాలకతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**తాడికొండ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా కులమతాలకతీతంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులు పంపిణీ చేస్తున్నామని తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు గుంటూరులో జై కేసీ కాలేజీ రోడ్లో ఉన్న ఆయన కార్యాలయం నందు నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు 32 లక్షల 26 వేల 232 రూపాయల విలువగల చెక్కులను నియోజకవర్గంలోని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ రాజకీయాలకతీతంగా వైద్య ఖర్చుల కొరకు ఈ చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ వెళ్లి వచ్చేసరికి ఇల్లు చోరీ



**తాడికొండ మేజర్ న్యూస్:** హైదరాబాద్ వెళ్లి వచ్చేసరికి ఇల్లు చోరీ జరిగిన సంఘటన తాడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పొన్నికల్లు గ్రామానికి చెందిన కేసరి అశోక రెడ్డి అతని భార్యతో కలిసి ఈనెల నాలుగవ తేదీన తన పెద్ద కుమారుడు ఇంటికి హైదరాబాద్ వెళ్లీ, తిరిగి ఈ నెల 9వ తేదీన స్వగ్రామం చేరుకోగా, ఇంటి బయట గేటుకు తాళాలు పగలగొట్టి ఉండటం గమనించి లోపలికి వెళ్లి చూడగా బీరువా తాళాలు పగలగొట్టి ఇంటిలో ఉన్న బంగారం వెండి వస్తువులను దొంగలించారని గ్రహించి, తాడికొండ సీఐకే వాసు కు ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సిఐకే వాసు సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన ప్రదేశాన్ని నిశితంగా పరిశీలించారు. కేసరి అశోక్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.



## కల్వర్టు నిర్మాణ పనులు పరిశీలన

**తెనాలి; మేజర్ న్యూస్:** స్థానిక 32 వ వార్డు యడ్ల లింగయ్య కాలనీ సమీపంలో రైల్వే ట్రాక్ వద్ద జరుగుతున్న కల్వర్టు ల నిర్మాణ పనులను మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు మంగళవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. పలు అంశాలపై చర్చించేందుకు మున్సిపల్ ఇంజనీర్ పినిపే శ్రీకాంత్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు తదితరులతో కలిసి రైల్వే శాఖ అధికారులను కలిశారు. కల్వర్టులపై మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను రైల్వే శాఖ అధికారులకు వివరించారు. మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేయడం వల్ల కాలువలో పేరుకుపోయిన సిల్టును తొలగించుటకు వీలుంటుందని తద్వారా మురుగు నీటి పారుదలకు ఆటంకం లేకుండా చూడవచ్చని రైల్వే శాఖ అధికారులకు కమిషనర్ వివరించారు. డ్రెయిన్‌లలో పేరుకుపోయిన మట్టిని తొలగించి శుభ్రం చేయడం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయని పక్షంలో ఎదురయ్యే సమస్యలు, ప్రజలకు కలిగే నష్టాల గురించి కమీషనర్ రైల్వే అధికారులకు స్పష్టంగా వివరించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ పనులు అత్యవసరమని సూచించారు. అనంతరం ఎడ్ల లింగయ్య కాలనీ వద్ద జరుగుతున్న పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. కార్యక్రమంలో రైల్వే శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి రూ.23.60 కోట్ల భారీ నిధులు మంజూరు

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. పట్టణ అభివృద్ధి కి రూ.23.60 కోట్ల భారీ నిధులతో పలు కీలక పనులు చేపడుతు న్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. పట్టణ ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చేయడం ప్రధాన లక్ష్యంగా ఆధునిక సదుపాయాలతో 2 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. నరసరావుపేట పట్టణంలోని రావిపాడు రోడ్డులో గల కాసు బ్రహ్మానంద రెడ్డి పార్క్ ప్రాంగణంలో రూ.10 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, అదే విధంగా పట్టణ నూతన బైపాస్ రోడ్డులోని రిజిస్ట్రార్ కార్యాలయం సమీపం లో 8 లక్షల లీటర్ల సామర్థ్యం గల మరో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. నకరికల్లు చెరువు నుండి శాంతినగర్ ఫిల్టర్ హౌస్ వరకు 11 కిలోమీటర్లు 600 డయా మీటర్లు వెడల్పు గల నూతన పైప్ లైన్ ఏర్పా టు, నరసరావుపేట పట్టణంలో తాగునీటి సరఫరాకు నూతన పైప్ లైన్ ఏర్పాటు,పాత పైప్ లైన్లు మరమ్మ త్తులు చేయటం జరుగుతుం దని తెలిపారు. ఈ రెండు ట్యాంకుల నిర్మాణం పూర్తయితే పట్టణంలో నీటి సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుం దని తెలిపారు. పట్టణ శివారు ప్రాంతాలలో నివసి స్తున్న ప్రజలు గతంలో తాగునీటి కోసం ఇబ్బందులు ఎదు ర్కొన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే కాలనీ ప్రజల తాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. రెడ్డి నగర్, పోస్టల్ కాలనీ, బైపాస్ రోడ్ పరిసరాలు, వల్లపు చెరువు, సాయి నగర్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల ప్రజలకు ఈ పథకాలు ఎంతో ఉప యోగకరంగా మారనున్నా యని అన్నారు. భవిష్యత్తులో పెరుగుతున్న జనాభా అవస రాలను దృష్టిలో పెట్టుకుని తాగునీటి మౌలిక సదుపాయాలను విస్తరించడం అత్యంత అవసర మని ఆయన పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కేవలం రోడ్లు, భవనాలకే పరిమితం కాకుండా ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత, మౌలిక వసతులు మెరుగుప డేలా చర్యలు తీసుకుంటు న్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తాగునీరు ప్రతి కుటుంబానికి సులభంగా అందేలా శాశ్వత ప్రణాళికతో ముందుకు సాగుతు న్నామని తెలిపారు. ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ, పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం నరసరావుపేట తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో రూ.23.60 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, తాగునీటి ప్రాజెక్టుల పురోగతి తదితర అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్‌సీ బీ. శ్రీనివాసరావు వారి సిబ్బంది, నరసరావుపేట పురపాలక సంఘ కమిషనర్ రవికుమార్, డీఈ సయ్యద్ రఫీక్, సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## రేపే శ్రీ అభయాంజనేయ స్వామి 28వ వార్షికోత్సవం

నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట స్థానిక వినుకొండ రోడ్ లో వేం చేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ 28 వ వార్షికోత్సవాన్ని ఈనెల 12న ఘనంగా నిర్వహిం చనున్నట్లు ఆలయ అర్చకులు పడుచూరి ఉదయ్ కిషోర్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్వామివారి కి పంచామృత స్నపన, సహస్ర తమలార్చన వంటి పూజలు జరుగుతాయన్నారు. అనంతరం శ్రీనివాస కాలనీలో స్వామివారి నగరోత్సవం జరుగు తుందన్నారు. రాత్రికి ఆలయ ఆవరణలో కోలాటం, భజనలు జరుగుతాయ న్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



# చెత్త రహిత, శుభ్రమైన నగరంగా గుంటూరుని తీర్చిదిద్దుకుందాం

## - నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** చెత్త రహిత, శుభ్రమైన నగరంగా గుంటూరుని తీర్చిదిద్దుకోవడంలో ప్రజలను భాగస్వాములు చేస్తూ నగరపాలక సంస్థ ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కెవిపి కాలనీలోని జిఎంసి వెహికిల్ షెడ్ ని పరిశీలించి, పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత వెహికిల్ షెడ్ ని పరిశీలించి, ఎన్ని వాహనాలు ఉన్నాయి, వర్కింగ్, రిపేర్, విభాగాల వారీగా సిబ్బంది హాజరు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ ప్రతి వాహనంకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలన్నారు. గుంటూరు నగరంలో రోడ్ల మీద చెత్త కనిపించడానికి వీలు లేదని, అందుకు తగిన విధంగా వాహనాలు, పుష్ కాట్స్, కార్మికుల కేటాయింపుపై ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. వెహికిల్ షెడ్ నుండి వచ్చే వాహనాలను చెత్త సేకరణకు సమర్ధవంతంగా వినియోగించుకోవాల్సిన భాధ్యత ప్రజారోగ్య అధికారులదేనన్నారు. ప్రతి వాహనం నిర్దేశిత మోతాదులో ట్రిప్స్ ద్వారా చెత్తని తరలించేలా ఇన్స్పెక్టర్లు, ఎస్ఎస్ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వెహికిల్ షెడ్ లో మరమత్తుల కోసం వాహనాలు ఎక్కువ కాలం ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనం డ్రైవర్ లైసెన్స్ కల్గి ఉండాలని, వాహనాలకు ఇన్సూరెన్స్ ఉండాలని ఎస్ఈ, ఈఈలకు తెలిపారు. ఈ-ఆటోలు అన్నీ వర్కింగ్ లోకి తీసుకురావాలని, సదరు ఏజన్సీ ప్రతినిధులను ఆటోలపై నివేదిక తమకు అందించాల న్నారు. షెడ్ లో చెత్త కుప్పలు లేకుండా, పాత, వినియోగంలో లేని వస్తువులను నిర్దేశిత విధానంలో వేలం నిర్వహించాలన్నారు. పర్యటనలో ఎస్ఈ వెంకటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఈఈలు విష్ణు, వేణు, డిసిపి సూరజ్, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఏపీ ఆర్ ఎస్ఎ పల్నాడు జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావుకు సన్మానం



**మాచవరం, మేజర్ న్యూస్ :** ఏపీ ఆర్ ఎస్ ఏ పల్నాడు జిల్లా ఎన్నికలలో భాగముగా ఏపీ ఆర్ ఎస్ ఏ పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నిక కాబడిన మాచవరం మండల తహసీల్దార్ ఎన్. నాగమల్లేశ్వర రావు , ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నిక కాబడిన కార్యాలయ టైపిస్ట్ పి. నరేష్ ను కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు దుస్సాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కీర్తి సదా స్రవంతి, వీఆర్వోలు లోకేష్, అందరు రెవిన్యూ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలి : బందగీ సాహెబ్



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** గ్రామ రెవెన్యూ సహాయకుల సమావేశం మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించారు. రాష్ట్ర విఆర్ఏ సంఘం అధ్యక్షులు బందగి సాహెబ్ పాల్గొని తహసిల్దార్ ధనలక్ష్మికి వినతి పత్రం అందించారు.ఎనిమిది సంవత్సరాల నుండి వీఆర్ఏలకు జీతాలు పెంపు లేదని పే స్కేలు జీతాలు అమలు చేయాలని కోరారు.సీనియార్టీ ఉన్న వీఆర్ఏలకు వీఆర్వో పదోన్నతి కల్పించాలని కోరారు.ఖాళీగా ఉన్న అటెండర్ నైట్ వాచ్మెన్ పోస్టులను 70 శాతం విఆర్ఏల కేటాయించాలని డిమాండ్ చేశారు.19 నెలలుగా వీఆర్ఏల సమస్య ఒకటి పరిష్కారం కాలేదు అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్క విఆర్ఏ పాల్గొనాలని పిలుపునిచ్చారు. మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షులు ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి అశోక్ కోశాధికారి శివరామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సుశీల,అనూష,ప్రసాదు, వెంకయ్య, రామారావు,చిట్టిబాబు,సీతారామరాజు,రాంబాబు అప్పారావు,భద్రాచలం, శ్రీను,వెంకట్రావు పాల్గొన్నారు.


## సైడ్ కాలువల లో తూముల ఏర్పాటు



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** లగడపాడు గ్రామంలో పద్మశాలిపేట నందు భావనా ఋషి దేవాలయం సమీపంలో మురుగు కాలవ ద్వారా తూములు పాడయి మురుగునీరు రోడ్డుపై ప్రవహించి రోడ్డంతా అస్తవ్యస్తంగా తయారయింది. అటువంటి పరిసరాలను పంచాయతీ ఆధ్వర్యంలో పరిశుభ్రపరిచి స్థానిక టిడిపి నేత వట్టికూటి శివరామకృష్ణయ్య దగ్గరుండి సైడ్ కాలవల లో పైపులు,తూములు ఏర్పాటు పనులు పర్యవేక్షించారు.ఎంతో కాలంగా ఉన్న సమస్యను పరిష్కరించినందుకు స్థానిక పద్మశాలిపేట వాసులు పంచాయతీ అధికారులకు స్థానిక నేతకు అభినందనలు తెలిపారు .

## అన్నక్యాంటీన్లకు వచ్చే వారందరికీ భోజనం అందించేలా చర్యలుండాలి

### నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు వస్తున్నవారి సంఖ్యకు తగిన విధంగా ఆహారం ఇండెంట్ పెట్టుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదనే ఫిర్యాదు రాకూడదని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మిర్చి యార్డ్ దగ్గర లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటు న్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్ కి వచ్చిన కొందరు ఉదయం టిఫిన్ అందలేదని, మధ్యాహ్నం కూడా భోజనం తక్కువ మందికే అందుతుందని ఫిర్యాదు చేయగా, కమిషనర్ అక్షయపాత్ర నోడల్ అధికారితో మాట్లాడుతూ, మిర్చి సీజన్ ప్రారంభం కావడం వలన క్యాంటీన్ కి వచ్చే వారి సంఖ్య పెరుగుతుందని, కనుక రోజువారీ ఇండెంట్ కంటే కనీసం 2 వందల ప్లేట్స్ అదనంగా తెప్పించాలన్నారు. క్యాంటీన్లలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

## పారిశుధ్య పనులు, పార్కుల అభివృద్ధి పనులను పరిశీలించిన కమీషనర్

**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ లో పారిశుధ్య పనులను మంగళవారం కమిషనర్ అలీమ్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య సంబంధిత అంశాలపై అధికారులకు అనేక సూచనలు ఇవ్వడమే కాకుండా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సేకరించాలని దోమల నివారణ యాంటీ లార్వల్ యాక్టివిటీస్ (స్ప్రేయింగ్, ఫాగింగ్) ప్రతి వార్డులలో నిర్వహించాలని సూచించారు.అనంతరం ఆయన మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కాజలోని పార్కు, ఎన్నారై వద్ద ఉన్న వైట్ ఫీల్డ్ పార్కులను ఇంజనీరింగ్ మరియు హార్టికల్చర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ రెండు పార్కుల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈఈ రమేష్,ఉద్యాన అధికారి రామారావు ఏఈ ప్రసన్న,తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలోని పలు ప్రాంతాల్లో కమీషనర్ పర్యటన



**తెనాలి మేజర్ న్యూస్ :** బుర్రిపాలెం రోడ్ లోని కంపోస్ట్ యార్డు ను మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబుతో కలిసి మంగళవారం పరిశీలించారు. కంపోస్ట్ యార్డు లో జరుగుతున్న వర్మీ కంపోస్ట్, ఆర్గానిక్ కంపోస్ట్ పనులను పరిశీలించి సిబ్బంది కి పలు సూచనలు చేశారు. చెత్త నిల్వలు పేరుకు పోకుండా జాగ్రత్త వహించాలని సిబ్బందికి సూచించారు. షరాఫ్ బజార్, పరిసర ప్రాంత ప్రాంతాల లో జరుగుతున్న పారిశుధ్య పనులు పరిశీలించారు. చెంచుపేట లోని కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూల్ కు వెళ్లి తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. సానిటరీ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాసరావు, అనుపమ, టి. ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథాల కార్యక్రమం విజయవంతం కావాలి

### – జిల్లా పరిషత్ సీఈఓ వి.జ్యోతి బసు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** స్వచ్ఛ రథాల కార్యక్రమం విజయవంతంగా అమలు చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు అన్నారు. స్వచ్ఛ రథాలు రెండవ దశపై ఓరియంటేషన్ కార్యక్రమం మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగింది. స్వచ్ఛ రథాల కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి మంచి కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని, శాఖల మధ్య సమన్వయం, నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఎంపీడీవోలు చురుకైన చర్యలు తీసుకోవాలని, అన్ని మండలాల్లో కార్యక్రమాన్ని సాఫీగా, సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు చెందిన ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## వేలంపాటలో 93వేలు కోడె దూడ



**మాచవరం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మాచవరంలోని బస్టాండ్ సెంటర్లోని బొడ్రాయి వద్ద మంగళవారం కోడెదూడ వేలంపాట బొడ్రాయి కమిటీ సభ్యులు నిర్వహించారు. బొడ్రాయికి సంబంధించి జమ్మి ఆవుకు కలిగిన కోడెదూడను నాగర్ కర్నూల్ కు చెందిన ఎద్దుల గోపాల్ రెడ్డి 93 వేలకు వేలంపాటపాడి కోడె దూడను దక్కించుకున్నారు.

## పెదరావురులో పొలం పిలుస్తోంది



**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి మండలంలోని పెదరవూరు గ్రామంలో ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ విజయబాబు, మండల వ్యవసాయ అధికారి కె సుధీర్ బాబు కార్యక్రమం నిర్వహించారు. ఇంచార్జ్ ఏడీఎ విజయబాబు మాట్లాడుతూ ఉబరైజేషన్ అనగా క్యాబ్ తరహా డ్రోన్ లను బుకింగ్ చేసుకునే సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దాని వల్ల సమయం, ఖర్చు తగ్గుతుందని అన్నారు. రైతులు ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా వివిధ యంత్ర పరికరాలైన హార్వెస్టర్లు ట్రాక్టర్లు డ్రోన్లు తదితర పరికరాలను కూడా సర్వీస్ కొరకు రిక్వెస్ట్ పెట్టుకోవచ్చని చెప్పారు. తద్వారా రైతులు సరైన సమయానికి వాటి సేవను పొందవచ్చునని చెప్పారు. మండల వ్యవసాయ అధికారి సుధీర్ బాబు మాట్లాడుతూ రైతులందరూ కూడా ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా వివిధ రకాలైన ఈ పంట నమోదు, ఒబెరైజేషన్ ప్రోగ్రాం కొరకు సర్వీస్ అభ్యర్థన చేసుకోవచ్చునని సూచించారు. రైతులు స్వయంగా పంట నమోదు చేసుకునే అవకాశం కూడా ఉన్నందువలన ప్రతి ఒక్క రైతు కూడా ఈ పంట నమోదుకు ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ఇన్స్టాల్ చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పెదరవూరు సర్పంచ్ కాకి రమాదేవి, వ్యవసాయ విస్తరణ అధికారి మురళి , వి ఎ ఎ విజయ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలి

## సేఫర్ ఇంటర్నెట్ డే 2026 పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** సేఫర్ ఇంటర్నెట్ డే 2026 సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్.ఐ.సీ) బృందం సమక్షంలో మహత్తరమైన సేఫర్ ఇంటర్నెట్ డే 2026 పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్నెట్ బాధ్యతాయుత వినియోగంపై అవగాహన పెంచే సందేశాలు పోస్టర్ లో ఆకర్షణీయంగా ముద్రించడం జరిగిందన్నారు. సేఫర్ ఇంటర్నెట్ డే అనేది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో రెండవ మంగళవారం ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అవగాహన దినోత్సవం అన్నారు. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం ఇంటర్నెట్‌ను సురక్షితంగా, బాధ్యతాయుతంగా, సానుకూలంగా వినియోగించాలనే అవగాహనను ప్రజల్లో పెంపొందించడమేనని తెలిపారు. ఇంటర్నెట్ వలన విద్య, సమాచార మార్పిడి, వ్యాపారం వంటి అనేక లాభాలు ఉన్నప్పటికీ, సైబర్ మోసాలు, డేటా చోరీ, ఆన్‌లైన్ వేధింపులు, ఫేక్ న్యూస్ వంటి ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సేఫర్ ఇంటర్నెట్ డే ద్వారా ముఖ్యంగా విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నుంచి ఎలా రక్షించుకోవాలి, వ్యక్తిగత సమాచారాన్ని ఎలా కాపాడుకోవాలి, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఎలా ఉపయోగించాలి వంటి అంశాలపై కార్యక్రమాలు, శిక్షణలు, పోస్టర్ విడుదల, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐసీ జిల్లా సమాచార అధికారి పి.మోహనా రాగిణి తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ కాలేజీ లో సుభాస్ చంద్రబోస్ పోరాటగాధ పై ఉపన్యాసం






**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ నరసరావుపేట మరియు ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా స్వాతంత్ర్య సమరయోధుడు సుభాస్ చంద్రబోస్ పోరాట గాధ గురించి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ షేక్. కరీం మోహిద్దీన్ తెలియచేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య ఉపన్యాసకులుగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ సి.ఆర్ కాలేజీ మరియు మాజీ రోటరీ క్లబ్ అధ్యక్షులు చిలకలూరిపేట నుండి టి. వేశీకట రమణ హాజరై నేతాజీ సుభాస్ చంద్ర బోస్ పోరాట స్ఫూర్తి మరియు తెగువ ప్రతి ఒక్క విద్యార్థికి అనుసరణీయమని పేర్కొన్నారు. రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ షేక్. కరీం మోహిద్దీన్ మాట్లాడుతూ భారత స్వాతం త్ర్య ఉద్యమంలో సుభాస్ చంద్రబోస్ చాతుర్యం మరియు బ్రిటీష పాలకులతో యుద్ధ సమయం లో ఆయన చూపిన ధైర్యం అసమానమని కొనియాడా రు. మీ రక్తాన్ని ధారపోయండి మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అనే నినాదంతో ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమ సమరంలో యువతను మేల్కొలిపిన మహనీయుడని ఉప్పులూరి ప్రసాద్ మరియు రోటేరియన్ డైరెక్టర్ అయిన జి.సాంబశివరావు తెలియజేసారు. ఈ కార్యక్ర మంలో కళాశాల చైర్మన్ షేక్. మీరావలి, మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్. మస్తాన్ షరీఫ్ , ఎగ్జిక్యుటివ్ డైరెక్టర్ షేక్. నజీమా, బి. మునీం ధర్ రెడ్డి, సెక్రటరీ రోటరీ క్లబ్ నరసరావుపేట, రోటేరియన్ ప్రభాకర రావు, యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్. గంగాధరరావు మరియు డిప్లొమా చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధునిక జీవనంలో ఒత్తిడి నియంత్రణ అవసరం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** నేటి వేగవంతమైన ఆధునిక జీవనంలో ఒత్తిడి ప్రతి వ్యక్తి జీవితంలో విడదీయలేని అంశంగా మారిందని, విద్య, ఉద్యోగం, పోటీ ప్రపంచం, ఆర్థిక సమస్యలు, కుటుంబ బాధ్యతలు, సాంకేతికతపై అధికంగా ఆధారపడటం వంటి కారణాల వలన మానసిక ఒత్తిడి పెరుగుతుందని సెంథిని సిటీ హాస్పిటల్ నిద్ర, అలర్జీ, శ్వాసకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ శివ ప్రసాద్ రెడ్డి, కల్సల్టెంట్ క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ కె.రామకుమార్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం “ఆధునిక జీవనంలో ఒత్తిడి నియంత్రణ“ అనే అంశంపై సీఎస్ఐటీ మరియు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కె ఎల్ యూ లో నిర్వహించిన గెస్ట్ లెక్చర్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నిరంతర ఒత్తిడి మానవుని శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అధిక ఒత్తిడి వల్ల నిద్రలేమి, ఆందోళన, చిరాకు, డిప్రెషన్, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని వారు హెచ్చరించారు. ముఖ్యంగా యువత, ఉద్యోగులు, విద్యార్థుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోందని, ఈ నేపథ్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఒత్తిడిని నియంత్రించేందుకు అనుసరించాల్సిన మార్గాలను వివరించారు. ధ్యానం, యోగ, ప్రాణాయామం, నిత్య వ్యాయామం చేయడం, సరైన నిద్ర, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఒత్తిడిని గణనీయంగా తగ్గించవచ్చని, సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం, పనికివిశ్రాంతికి సమతుల్యం పాటించడం కూడా ఎంతో ముఖ్యమని విభాగాధిపతి డాక్టర్ ఎవి.ప్రవీన్ కృష్ణ పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా మరియు డిజిటల్ పరికరాల అధిక వినియోగం కూడా మానసిక ఒత్తిడికి ప్రధాన కారణమవుతున్నందున, వాటిని పరిమితంగా ఉపయోగించాల్సిన అవసరం ఉందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్.ప్రవీణ సూచించారు. సానుకూల ఆలోచనలు, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో సమయం గడపడం, అభిరుచులకు తగిన కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని ప్రత్యామ్నాయ విభాగాధిపతి డాక్టర్ ఎం.బాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని, ఒత్తిడిని ఎదుర్కొనే నైపుణ్యాలు మెరుగుపడ్డాయని వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సమాజంలో ఆరోగ్యకరమైన మరియు సంతోషభరితమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర ఆంధ్ర అభ్యాసకుల నమోదు వేగవంతం చేయాలి

## – జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అక్షర ఆంధ్ర అభ్యాసకులను, వాలంటీర్ల యాప్ లో అప్ డేట్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపై మంగళవారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాప్ లో నమోదు రెండు రోజులలో పూర్తి కావాలని స్పష్టం చేశారు. జిల్లాను అక్షరాస్యతలో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని బాగా అమలు చేసి ప్రతి ఒక్కరిలోనూ అక్షర జ్ఞానం నింపడమే కాకుండా వారికి నిర్వహించే పరీక్షలలో ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. జిల్లాలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న ఉల్లాస్ – అక్షర ఆంధ్ర కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలను అందుకొనుటకు అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉల్లాస్ అక్షర ఆంధ్ర శిక్షణ కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పటిష్టంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. శిక్షణ కాలం ముగిసే నాటికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్దేశించిన లక్ష్యాల మేరకు నిరక్షరాస్యులంద రూ ప్రాథమికంగా అక్షరాలు, అంకెలు, చదవటం, వ్రాయటం నేర్చుకోవడమే కాకుండా డిజిటల్ మరియు ఆర్థిక అక్షరాస్యతను తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 28వ తేదీన ప్రీ ఫైనల్ పరీక్షలు, మార్చి 29వ తేదీన ఫైనల్ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ఇచ్చిన వర్క్ షీట్ లు, వీడియోలు వారికి చూపించడం, అభ్యసన స్థాయిలను మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి పాల్గొన్నారు.

# ఇద్దరు బిడ్డలతో సహా వివాహిత మహిళ అదృశ్యం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఓ వివాహిత మహిళ ఇద్దరు బిడ్డలతో సహా అదృశ్యమైంది. మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తెలిపిన వివరాల మేరకు... తిరుపతి సమీపంలోని మంగళం కు చెందిన బోయ నాని, లక్ష్మి (30) అనే మహిళతో వివాహమైంది. వీరికి నాలుగేళ్ల కుమారుడు సిరాజ్, ఏడాది వయస్సు కలిగిన కుమార్తె మౌనిక కలరు. బ్రతుకుతెరువు నిమిత్తం గత కొంతకాలంగా మంగళగిరి –తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి యర్రబాలెం లో నివాసం ఉంటున్నారు. భర్త నాని డెలివరీ బాయ్ గా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. భార్య లక్ష్మి గత కొన్నేళ్లుగా మతిస్థిమితం సరిగా లేక బాధపడుతోంది. భార్య పెట్టే మానసిక హింస భరిస్తూనే జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం లక్ష్మి తన కుమారుడు సిరాజ్, కుమార్తె మౌనిక తో కలసి అదృశ్యమైంది. తన భార్య, కుమారుడు, కుమార్తె అదృశ్యమైనట్లు భర్త నాని మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా రూరల్ ఎస్సై వెంకట్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జనసేన నాయకులు రామచంద్రరావు మృతి



**తెనాలి మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త భవన రామచంద్రరావు మృతి పట్ల రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భవన రామచంద్రరావు భౌతికకాయాన్ని మంగళవారం సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని వ్యక్తం చేశారు. జనసేన ప్రారంభం నుండి ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. పార్టీ తొలినాళ్ళల్లో పట్టణ అధ్యక్షులుగా ఆయన వ్యవహరించారు. అనంతరం కీలక నాయకులుగా తన వంతు బాధ్యతలు నిర్వర్తించారు. రూరల్ పరిధిలోని ఆటో నగర్ లో ఆయన ట్రాన్స్ఫార్మర్ కంపెనీ స్థాపించి అనేకులకు ఉపాధి అందిస్తున్నారు. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

# జిల్లాలో పారిశ్రామిక పార్కులకు స్థలాలు గుర్తించాలి

## – జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** పారిశ్రామిక పార్కులకు స్థలాలు గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతి నియోజక వర్గంలో ఒక పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయాలని కృత నిశ్చయంతో ఉందని అన్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. గుంటూరు తూర్పు, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రాంతాల్లో స్థలాలు గుర్తించినట్లు నివేదికలు అందాయని, మిగిలిన నియోజక వర్గాలలో త్వరగా గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. మండలాల్లో ఉన్న గృహ లే అవుట్లు, అందులో ఉన్న మౌలిక వసతులు వివరాలు సమర్పించాలని ఆదేశించారు. లే అవుట్ లో స్థలాలు, ఇల్లు లబ్ధిదారుల వివరాలు పొందుపరచాలని స్పష్టం చేశారు. ఈ



సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల మెడకు ఉరితాళ్లు లేబర్ కోడ్లు రద్దు చేయాలి

## ఈనెల 12న నిర్వహించే సమ్మె జయప్రదంకై సన్నాహక ర్యాలీ




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** కార్మికుల మెడలకు ఉరితాడులా మారిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఈ నెల 12న దేశ వ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు, ఏఐటియుసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎస్.ఆంజనేయలు నాయక్, కాసా రాంబాబు లు పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదంకై మంగళవారం నరసరావు పేట పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి కార్మిక సంఘాల నాయకు లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయలు నాయక్, రాంబాబు మాట్లాడుతూ 100 ఏళ్ల క్రితం దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనంతో ఎక్కువ పని చేయించు కుని, వారానికి 72 గంటల పనిని ముందుకు తీసుకొస్తూ కార్మిక హక్కులను తుంగలో తొక్కుతు న్నారని విమర్శించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, యాజమా న్యాల వేధింపులను అరికట్టడం కోసం యూని యన్ గా ఏర్పడే పరిస్థితి లేకుండా నూతన లేబర్ కోడ్లు ఉన్నాయని తెలిపారు. కార్మికుల హక్కులను హరిస్తూ, శ్రమ దోపిడీకి పాల్పడు తూ కార్పొరేట్లకు ఎర్ర తివాచీ పరిచే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నియంతృత్వ పోకడపై సంఘటిత అసంఘటిత కార్మికులు ఏకమై పోరాటానికి సన్నద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు నాయకులు డి.శివ కుమారి, షేక్.శిలార్ మసూద్, సయ్యద్ రబ్బా ని, మేడం ఆంజనేయులు, బోసు, మాధవి, తులసి, రమణ, పద్మావతి ,జీవరత్నం, జానీ, మస్తాన్రావ ఏఐటియుసి నాయకులు రోడ్డ అంజిరెడ్డి, సిహెచ్ నాగేశ్వరావు కోయ శ్రీను, యు రాజు, ఎస్కే సైదా తదితరులు పాల్గొన్నారు.

# నేడు పట్టణ పరిధిలో విద్యుత్ కోత

**తెనాలి మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా బుధవారం పట్టణ పరిధిలోని గంటావారి వీధి, మొతబావి, తాడిబోయిన వారివీధి, వేణుగోపాలస్వామి వీధి, హెచ్డీఎఫ్సి బ్యాంకు రోడ్డు, నెహ్రూ రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం నాలుగు గంట వరకు విద్యుత్ కోత ఉంటుందని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# పాత గొడవలుతో వ్యక్తి పై దాడి కేసు నమోదు

**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం గ్రామానికి చెందిన మునగాల శ్రీనివాసరావు అను అతను శనివారం మాచవరం నుండి వేమవరం పోవు రోడ్డు పక్కన రెస్టారెంట్ లో బిర్యానీ పార్సిల్ చేయించుకొనుచుండగా మాచవరం గ్రామానికి చెందిన మున్నా, నలుగురు పాత గొడవలు మనసులో పెట్టుకొని శ్రీనును కొట్టినారు. శ్రీను పిర్యాదు మేరకు ఎస్సై పవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్.కె షర్మిలకి రూ. 10,35,000/- చెక్కును అందజేసిన జిల్లా అదనపు ఎస్పీ జెవి.సంతోష్




**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నిరంతరం ప్రజా రక్షణకై పాటుపడే హోంగార్డ్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం అని జిల్లా అదనపు ఎస్పీ జెవి.సంతోష్ అన్నారు. పల్నాడు జిల్లా కు చెందిన హెచ్ జి 1187 ఎస్.కె. ఖాసీం అలీ హోంగార్డు డిప్యుటేషన్ మీద ఇంటెలి జెన్స్, నరసరావుపేట నందు విధులు నిర్వహిస్తూ ది.20.10.2025 వ తేదీన ప్రమాద వశాత్తూ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. నరసరావు పేట జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జె.వి .సంతోష్ చేతుల మీదుగా గ్రూప్ పర్సనల్ ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ కింద 10,35,000/- రూపాయల చెక్కును ఖాసిం అలీ భార్య అయిన ఎస్.కె .షర్మిల కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తో పాటు బి సెక్షన్ సూపరింటెండెంట్ ఎస్ కే యం డి షఫీఉల్లా పాల్గొన్నారు.

# మూడు గ్రామాల్లో సామాజిక తనిఖీ గ్రామసభలు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** 17 వ విడత సామజిక తనిఖీ గ్రామసభలు ముప్పాళ్ల మండలంలో ప్రారంభమయ్యాయి. మంగళవారం చాగంటి వారిపాలెం, బొల్లవరం, దమ్మాల పాడు, ఇరుకుపాలెం, తొండపి, రుద్రవరం గ్రామాల్లో గ్రామసభలు పూర్తి అయ్యాయని ఏపీవో ఏడుకొండలు తెలిపారు. బుధవారం లంకెలకూరపాడు, తురకపాలెం, మాదల గ్రామాలలో సామాజిక తనిఖీరానంతరం గ్రామసభ జరుగుతాయని ఆయన తెలిపారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి భరోసా
- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ లో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని, ఎన్టీఆర్ వైద్య భరోసా పథకంలో లేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది ఆర్థిక భరోసా కల్పిస్తుందని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయని చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సీఎం సహాయ నిధి నిర్వీర్యం అయిపోయిందని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలతో పోల్చుకుంటే సత్తెనపల్లి నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 21మంది లబ్ధిదారులకు, 7గురికి ఎల్ ఓ సి లబ్ధిదారులుకు మంజూరైన రూ.50 లక్షల 07 వేల 157రూపాయల విలువ గల చెక్కులను ఆయన అందించారు. కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరావు, ఆయా మండల పార్టీల అధ్యక్షులు, కూటమి నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

## రంజాన్ సడలింపులు - ప్రభుత్వానికి కృతజ్ఞతలు - షేక్ ఫారుక్



**మాచర్ల, మేజర్ న్యూస్ :** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 18వ తేదీ నుంచి మార్చి 19వ తేదీ వరకు ఉపవాసాలు పాటించే ముస్లిం ఉద్యోగులకు (ఉపాధ్యాయులతో సహా) తమ విధుల నుంచి రోజుకు ఒక గంట ముందుగా ఇంటికి వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని మాచర్ల జనసేన పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఫారుక్ హర్షాతిరేకలతో స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ మాసంలో ఉపవాసాలు పాటించడం ముస్లిం సోదరులకు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినదని, అలాంటి సమయంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఉద్యోగులకు సడలింపులు ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. ఉపవాసాలు, ప్రార్థనలు, కుటుంబ బాధ్యతలను సమన్వయం చేసుకోవడంలో ఈ నిర్ణయం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. మత సామరస్యాన్ని, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ప్రజానుకూల నిర్ణయాలు అన్ని వర్గాల ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని షేక్ ఫారుక్ పేర్కొన్నారు.

# నూతన దేవాలయాల నిధులు కొరకు అర్జీలు స్వీకరణ

**తాడికొండ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని గ్రామాలలో నూతనంగా దేవాలయాలను నిర్మించుట కొరకు ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గ్రామస్తుల నుండి అర్జీలను స్వీకరిస్తామని తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ తెలియజేశారు. గ్రామాలలో దేవాలయాల నిర్మించుకోవాలనుకునేవారు ముందుగా 25 శాతం నిధులను సమకూర్చుకోవాలని, అటువంటి దేవాలయాలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సుమారు 50 లక్షల రూపాయలు నిధులు వరకు మంజూరు చేయటానికి అనుమతి లభిస్తుంది అని తెలియజేశారు. అదేవిధంగా దేవాలయాల మరమ్మత్తులు కొరకు, నిధులు లేక సగంలో ఆపివేసిన దేవాలయాల పునరుద్ధరణ కొరకు అర్జీలను స్వీకరిస్తున్నామని శాసనసభ్యులు తెలియజేశారు. ఈ సదవకాశాన్ని గ్రామాలలో దేవాలయ కమిటీ వారు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

# సార్వత్రిక సమ్మెకు పంచాయతీ కార్మికుల మద్దతు



**కొల్లిపర, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని పంచాయతీ కార్మికులు కు టెండర్ విధానం రద్దుచేసి పర్మినెంట్ కార్మికులుగా ప్రభుత్వం గుర్తించాలని కోరుతూ ఈనెల 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో పంచాయతీ కార్మికులు కూడా పాల్గొంటారని మంగళవారం కొల్లిపర పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి లీల కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి మల్లోల రమేష్, ఊళ్ళపల్లి రామయ్య, కొల్లిపర కోటయ్య, మల్లేశ్వరి, చాటగడ్డ సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ లో కళ్ళం ప్రతిభ



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు శివారు చౌడవరం కళ్ళం హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కళాశాల విధ్యార్థులు విజ్ఞాన్ యూనివర్సిటీ విజ్ఞాన్ మహోత్సవంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ నందు పాల్గొని నాలుగవ స్థానాన్ని పొందినారని కళాశాల డైరెక్టర్ డా॥ ముప్ప ఉమా శంకర రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజ్ఞాన్ మహోత్సవంలో క్రికెట్ టోర్నమెంట్ నందు పాల్గొన్న విధ్యార్థులను కళ్ళం కళాశాల ప్రిన్సిపాల్ డా॥ బి. ఎస్. బి. రెడ్డి , కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కళ్ళం భరద్వాజ్ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# ఒకటో తరగతిలో 25శాతం ఉచిత ప్రవేశాలు

మంగళగిరి, మేజర్ న్యూస్:2026-2027 విద్యాసంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న బలహీన వర్గాల పిల్లలకు రాష్ట్రంలో తమ నివాస ప్రాంతంలో అన్ని ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పిస్తూ సీట్ల కేటాయింపు జరిగింది. విద్యాహక్కు చట్టం -2009, సెక్షన్ 12(1)సీ అమలులో భాగంగా 2026-2027 విద్యాసంవత్సరంలో ఐబీ/ సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న పాఠశాలల్లో ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశం కోసం ఫిబ్రవరి 20వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ వరకు సదరు వర్గాలకు చెందిన పిల్లలనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. విద్యార్థులు ఆధార్ ద్వారా, ప్రాథమిక వివరాలతో http://cse.ap.gov.in/ వెబ్ సైట్ నందు కేటాయింపు జరుగుతుంది. ఎంపికైన విద్యార్థుల జాబితా వివరాలను సంబంధిత పాఠశాలలో చూడవచ్చు. ఐబీ/ సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ పాఠశాలలో ప్రవేశం కోసం 02-04-2020 నుంచి 31-03-2021 మధ్య జన్మించిన 5 సంవత్సరాల వయస్సు నిండివుండాలి. స్టేట్ సిలబస్ పాఠశాలలో ప్రవేశం కోసం 02-06-2020 నుంచి 31-05-2021 మధ్య జన్మించి 5 సంవత్సరాల వయస్సు నిండి వుండాలి. అడ్మిషన్ల కోసం ఈవెంట్ల క్యాలెండర్ తో కూడిన నోటిఫికేషన్ 2026 ఫిబ్రవరి 6న విడుదల చేశారు. పోర్టల్ లో ఐబీ/ సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న అన్ని ప్రైవేటు, అన్-ఎయిడెడ్ పాఠశాలల నమోదు (ప్రస్తుత స్థితిని నవీకరించడం) 2026 ఫిబ్రరి 7వ తేదీ నుంచి 2026 ఫిబ్రవరి 16వ తేదీ వరకు, పోర్టల్ లో విద్యార్థుల నమోదు ప్రక్రియ 2026 ఫిబ్రవరి 20నుంచి 2026 మార్చి 10వ తేదీ వరకు, జీఎస్ డబ్ల్యు డబ్ల్యూఎస్ డేటా ఆధారంగా అడ్మిషన్ల కోసం విద్యార్థుల అర్హత నిర్ధారణ 2026 మార్చి 17, మొదటి విడత లాటరీ పలితాల ప్రకటన 2026 మార్చి 25, పాఠశాలల ద్వారా విద్యార్థుల ప్రవేశాల ధ్రువీకరణ 2026 మార్చి 26నుంచి 2026 ఏప్రిల్ 7వ తేదీవరకు, రెండో విడత లాటరీ ఫలితాల ప్రకటన 2026 ఏప్రిల్ 12న. పాఠశాలల ద్వారా విద్యార్థుల ప్రవేశాల ధ్రువీకరణ 2026 ఏప్రిల్ 13 నుంచి 2026 ఏప్రిల్ 23వ తేదీ వరకు.. ఈ వివరాల షెడ్యూల్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు (ఐఏఎస్) ప్రకటించారు. ఈ మేరకు వివరాలను మంగళగిరి మండల విద్యాశాఖ అధికారి ఎన్.బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మంగళగిరి ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో ఎన్.బాబు కోరారు.

# ఆంధ్ర సిమెంట్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనగర్ గ్రామంలో ఆంధ్ర సిమెంట్స్ లిమిటెడ్ సాగర్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి నరసరావుపేట వారి సౌజన్యంతో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 350 మంది పాల్గొని కంటి పరిక్షలు చేయించుకున్నారు. ఈసందర్భంగా ఆంధ్ర సిమెంట్స్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అవగాహనా లేక, మెరుగైన వైద్యం చూపించే వారు లేక కంటి లోపం ఉన్నా తమ తమ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ,వారి జీవితాలలో కళ్లలో వెలుగులు చూడాలని యాజమాన్యం డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి నరసరావుపేట వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించినందుకు మిక్కిలి సంతోషిస్తున్నామన్నారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య పరీక్షలు అనంతరం ఉచితంగా కంటికి సంబంధించిన మాత్రలు, అవసరమైన వారికి కళ్ళజోళ్లను ఆంధ్ర సిమెంట్స్ వారు పంపిణీ చేస్తామన్నారు. అదేవిధంగా ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి వారికి రవాణా సౌకర్యం కల్పిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. శిబిరంలో 350 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 70 మందికి ఆపరేషన్లు అవసరం ఉన్నట్లు, అవసరమైన వారికి చుక్కల మందు, కళ్ళజోళ్ళు పంపిణీ చేసినట్లు డాక్టర్ రాజకేశవ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూసం నాగిరెడ్డి , కంపెనీ ప్రతినిధులు హెచ్ఆర్ హెడ్ మణి ప్రసాద్, శంకర్ నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రాజ కేశవ ప్రసాద్, ప్రసాద్ , కుమారి దుర్గాప్రసాద్, ఎంపీటీసీ కాశిరెడ్డి, రఘు, రఫీ, కటారీ సైదులు, గ్రామ ప్రజలు, మహిళలు, వృద్ధులు, పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో బిసి అట్రాసిటీ చట్టం ఆమోదించండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీ అట్రాసిటీ చట్టాన్ని ఆమోదించి పకడ్బందీగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ నవచైతన్య బీసీ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడిబోయిన గంగా యాదవ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెనాలి మార్కెట్ సెంటర్ లోని కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే తప్పనిసరిగా బీసీ అట్రాసిటీ చట్టం అమల్లోకి రావాలని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తప్పనిసరిగా ఈ రక్షణ చట్టాన్ని ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీలపై జరుగుతున్న దాడులను ఖండించారు. ఈ చట్టం అమలు అయితే బీసీలకు కొంతమేర న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బిసి అట్రాసిటీ చట్టాన్ని తీసుకురావడం వల్ల కొంతమేర బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్కు నిధులు కేటాయించి అర్హులైన ప్రతి ఒక్కరికి రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఐఏఎస్ అధికారులు చొరవ చూపి బలహీన వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి గ్రామస్థాయిలో చేరేలా కృషి చేయాలని కోరారు. హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బరిలో నిలిచిన బీసీ అభ్యర్థులను గెలిపించాలని న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బీసీ నాయకులు కరేటి రవికుమార్, ఎం భీష్మ పాములు, తాడిబోయిన ప్రవీణ్ కుమార్, మేడిబోయిన రమణ, యాదల వెంకటేశ్వరరావు, దేవరకొండ గోపీనాథ్, బత్తుల కమలాకర్, ఎం సుధీర్, కాటేపల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

# ఫిబ్రవరి 12న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి

**దుగ్గిరాల ,,మేజర్ న్యూస్ :** కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా భారతదేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 12. న జరిగేసమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ను మోడీ ప్రభుత్వం సమాధి కడుతున్నదని అన్నారు. పేదల కోసం వచ్చిన చట్టాలలో మహాత్మా గాంధీ పేరుతో ఉన్న చట్టం అత్యంత ముఖ్యమైనదని ,ఈ చట్టం వల్ల పేదరిక వర్గాల్లో వలసలు తగ్గి స్త్రీ పురుషులకు సమాన వేతనం అందుతుందని పెత్తందారులను ఎదుర్కొనే శక్తి వచ్చిందని అన్నారు. సన్న చిన్న కారు రైతుల భూముల అభివృద్ధి జరిగాయని వేలాదిమంది యువతీ యువకులకు ఉపాధి కల్పించిందని అన్నారు .పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని గ్రామీణ పేదలకు ఉపాధి హామీ ఒక హక్కుగా కల్పించబడిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి కార్మికులు పోరాడి సాధించుకున్న జీవోలను నాలుగు లేబర్ కోడ్ల గా మార్చి సమ్మెకు వేతనం పెంచుకునే హక్కును కాలరాసిందని ,భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు లేకుండా చేసిందని అన్నారు .వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో అంగన్వాడీలు ఆశా వర్కర్లు పంచాయతీ కార్మికులు పాల్గొ ని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జి శ్రీనివాసరావు, యోగేశ్వరరావు వై బ్రహ్మేశ్వర రావు, వై శివయ్య ,సుబ్బారావు, ఏడుకొండలు ,తదితరులు పాల్గొన్నారు.



# అంతిమ ఘట్టం.. అమోఘమైన ఉత్సాహం

- అంగరంగ వైభవంగా సాంస్కృతిక ప్రదర్శనలు
- కళాకారుల జైత్రయాత్రతో పులకించిన గుంటూరు
- గుంటూరులో ముగిసిన 'భారత రంగ్' అంతర్జాతీయ నాటక సంబరాలు



**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు నగరం గత ఐదు రోజులుగా వెల్లివిరిసిన అంతర్జాతీయ నాటక కళా సౌరభం మంగళవారం నాటి ముగింపు వేడుకలతో పతాక స్థాయికి చేరింది. ఢిల్లీ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, యడ్లపాడు 'వేదిక' సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన 25వ భారత రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవాలు ఆఖరి రోజున అద్భుత ఘట్టాలకు సాక్ష్యంగా నిలిచాయి. వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు సారధ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించిన భారీ కళా ప్రదర్శన ర్యాలీ కళాత్మక వాతావరణం నింపింది. వందలాది మంది కళాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ ప్రదర్శన గుంటూరు వీధుల్లో సాగి, బళ్లారి రాఘవయ్య ఓపెన్ ఎయిర్ థియేటర్ వద్దకు చేరుకుంది.

### కళాజాతర..కన్నుల పండుగ

ముగింపు ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక పోటీలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. వివిధ పాఠశాలలు, డాన్స్ అకాడమీలకు చెందిన విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు భారతీయ సంస్కృతికి అద్దం పట్టాయి. ముఖ్యంగా నరసరావుపేట వీఐటీ స్కూల్ విద్యార్థినులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు సభికులను అబ్బురపరిచాయి. అలాగే రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థినులు తమ జానపద నృత్యాలతో పల్లెటూరి పసందైన వాతావరణాన్ని వేదికపై సాక్షాత్కరింపజేశారు. గుంటూరుకు చెందిన అను డాన్స్ అకాడమీ వారు ప్రదర్శించిన డాన్స్ కేవ్వుకేక అనిపించాయి. ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగిన ఈ ప్రదర్శనలకు కళాభిమానులు నీరాజనాలు పట్టారు.

### దేశ భద్రత కోసం సాగిన ఓ చారిత్రక తిరుగుబాటే.. 'ఒన్స్ ఇన్ ఇండియా' ఆంగ్ల నాటకం








దయా ప్రకాష్ సిన్హా రచనలో, ఆయుషి త్రిపాటి దర్శకత్వంలో 'అప్‌స్టేజ్ ఆర్ట్ గ్రూప్' ప్రదర్శించిన 'ఒన్స్ ఇన్ ఇండియా' నాటకం 22 శతాబ్దాల నాటి మౌర్య సామ్రాజ్య పతనాన్ని కళ్లకు కట్టింది. విదేశీ దండయాత్రల నుండి దేశాన్ని కాపాడలేక, కేవలం అహింస పేరుతో మౌనంగా ఉన్న చివరి మౌర్య రాజు బహద్రధుడిని సైనిక తిరుగుబాటు ద్వారా పడగొట్టిన చారిత్రక సంఘటనను ఈ నాటకం అద్భుతంగా ఆవిష్కరించింది. గ్రీకు సంస్కృతి, మౌర్య వైభవాల కలయికగా సాగే ఈ కథ, జాతీయ భద్రత విషయంలో హింసఅహింసల మధ్య ఉండే నైతిక సంఘర్షణను చర్చిస్తుంది. చరిత్రను కేవలం కథనంలా కాకుండా, దేశ రక్షణ పట్ల ఒక బాధ్యతాయుతమైన సందేశాన్ని ఇచ్చేలా ఈ ప్రదర్శన ఆకట్టుకుంది.

# ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యునిగా డాక్టర్ జి. నందకిషోర్ ఎన్నిక



గుంటూరు మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పాలకవర్గం సభ్యులకు సోమవారం రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎన్నికలలో గుంటూరు ఐఎంఏ శాఖకు చెందిన డాక్టర్ జి .నందకిషోర్ సభ్యునిగా ఎన్నికయ్యారు. 13 మంది సభ్యుల ఎంపికకు మొత్తం 84 మంది వైద్యులు పోటీపడ్డారు. ఆన్ లైన్ లో ఎన్నికలు జరగగా అత్యధిక ఓట్లు సాధించి ఎన్నికైన 13 మందిలో డాక్టర్ నందకిషోర్ ఒకరు . 30 వేల మందికి పైగా వైద్యులు ఈ ఎన్నికలలో పాల్గొన్నారు. గతంలో డాక్టర్ నందకిషోర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ కార్యదర్శిగా, అధ్యక్షునిగా పనిచేశారు .ఈ సందర్భంగా డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ సభ్యునిగా వైద్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. డాక్టర్ నందకిషోర్ ఎన్నిక పట్ల ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఎన్ .కిషోర్ ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్,కార్యదర్శి డాక్టర్ బి. సాయి కృష్ణ, స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ డి. అమర్, పలువురుసీనియర్ వైద్యులు అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల కు రాష్ట్ర సెకండరీ హెల్త్ డైరెక్టర్ కె.వి.ఎన్. చక్రధర బాబు రిటర్నింగ్ ఆఫీసర్ గా వ్యవహరించారు. ఫోటో: మెడికల్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన డాక్టర్ జి. నందకిషోర్ కు కె.వి.ఎన్.చక్రధర బాబు.ఎన్నిక పత్రం అందించారు.

# షేక్ జమీర్ బాషా ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు



### జమీర్ బాషాకు అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట మున్సిపల్ బాయ్స్ హై స్కూల్‌కు చెందిన విద్యార్థి షేక్ జమీర్ బాషా జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించి జిల్లాకే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన పరీక్షలపై చర్చ (పరీక్ష పె చర్చ) కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ప్రతి రాష్ట్రం నుంచి ఒక్కో విద్యార్థిని మాత్రమే ఎంపిక చేయగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పల్నాడు జిల్లా నరసరావుపేట మున్సి పల్ బాయ్స్ హై స్కూల్‌కు చెందిన షేక్ జమీర్ బాషా ఎన్నిక కావడం విశేషం. నాలుగు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో షేక్ జమీర్ బాషా చురుకుగా పాల్గొని, ప్రధానమంత్రి తో నేరుగా ఇంట్రాక్షన్ జరిపి తన ప్రతిభను చాటు కున్నారు. ఈ అరుదైన అవకాశం దక్కడం విద్యార్థి కృషికి నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ ఎడ్యుకేషన్ విజయరామరాజు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా షేక్ జమీర్ బాషాను ప్రత్యేకంగా పిలిపించి అభినందనలు తెలియజేశారు. పల్నాడు జిల్లా డీఈవో రామారావు, నరసరావు పేట మున్సిపల్ బాయ్స్ హై స్కూల్ ప్రధానో పాధ్యాయులు టి. రవికాంత్ , ఉపాధ్యాయ బృందం మొత్తం విద్యార్థిని శుభాకాంక్షలతో అభినందించారు. ఈ విజయంలో తనను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులు మరియు తల్లిదండ్రుల సహకారమే ప్రధాన కారణమని షేక్ జమీర్ బాషా వినయంగా తెలిపారు. ఆయన సాధించిన ఈ ఘనతతో పాఠశాల ప్రతిష్ఠ మరింత పెరగడంతో పాటు పల్నాడు జిల్లా విద్యార్థు ల ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిం దని విద్యావర్గాలు ప్రశంసలు కురిపించాయి.

# వ్యాఘ్ర వాహనంపై మల్లేశ్వరుడు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారు వ్యాగ్రవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ మల్లేశ్వర స్వామి వ్యాఘ్ర వాహనంపై విహరించి ఊరేగింపును పురవీధుల్లో దర్శించు భక్తులు ఎటువంటి భయాందోళనలకు, జంతు భయం కలుగకుండా ఉండే శ్రీ మల్లేశ్వర స్వామి వారు అభయ ప్రదాతగా నిలుస్తూ దీర్ఘాయుష్షును ప్రసాదిస్తారని భక్తుల నమ్మకం. స్వామివారి వ్యాఘ్ర వాహనం ఉత్సవ కైంకర్యపరులుగా నగరానికి చెందిన ఎస్.నారాయణరావు వ్యవహరించగా ఆలయ కార్యనిర్వహణాధికారి నామని గోపి పర్యవేక్షించారు. కార్యక్రమంలో శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బోగి కోటేశ్వరరావు తో పాటు పలువురు ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డులు పంపించిన యూటీఎఫ్ నాయకులు



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పిఆర్సీ కమీషన్ వేయాలని,29శాతం ఐ ఆర్ ప్రకటించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం పల్నాడు జిల్లా దాచేపల్లి మండల యూటీఎఫ్ నాయకులు పోస్ట్ కార్డు ఉద్యమం లో భాగంగా ముఖ్యమంత్రి కి 200 పోస్టు కార్డులను పంపించారు.దాచేపల్లి మండలం లో ఉన్న యూటీఎఫ్ సభ్యులు అందరి చేత కార్డులు రాయించి పోస్ట్ చేసినట్లు నాయకులు తెలిపారు.రానున్న రోజుల్లో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమం లో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు పప్పుల రాజారావు,మండల కార్యదర్శి తగరం ఆనంద్ కుమార్, కార్యవర్గ సభ్యులు వాసుదేవరావు,మోజేస్,నాగెండ్ల యేషయ్య తదితరులు పాల్గొన్నారు.

### 12 న జాతీయ సార్వత్రిక సమ్మెకి ఏపీ ఎన్జీజీఓ మద్దతు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** భారతదేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల ఫిబ్రవరి 12, గురువారం న జరుగు జాతీయ సార్వత్రిక సమ్మెకి మద్దతుగా ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర సంఘం లంచ్ అవర్ డిమాంస్ట్రేషన్ కి పిలిపిచ్చినదని ఏపీ ఎన్జీవో గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు తెలిపారు.
అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య, అనుబంధ సంఘాలన్నీ ఈ సమ్మెకు సంఘీభావం ప్రకటించిన నేపథ్యంలో ఏపీ ఎన్జీజీవో సంఘ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సమ్మెకు సంఘీభావంగా లంచ్ అవర్ డిమాంస్ట్రేషన్ జరుపునున్నట్లు తెలిపినారు. ఆరోజు మధ్యాహ్నం 1.00 గంటల నుండి 2.00 గంటల వరకు, గుంటూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట భోజన విరామ సమయములో ఉద్యోగుల డిమాండ్లకై ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలియజేసినారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్ మాట్లాడుతూ నూతన కార్మిక చట్టాల రద్దు, వేతన సవరణ, పి ఏఫ్ఛ ఆర్టండి ఏ రద్దు,పెండింగ్ బకాయిల చెల్లింపు,కాంట్రాక్ట్ ఉద్యోగుల నియమితీకరణ,పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ అమలు,పీఎస్యూలు, సొసైటీలకు 62 ఏళ్ల పదవీ విరమణ, సిపిఎస్ ఉద్యోగుల కోసం మెమో57 అమలు, మొదలైన డిమాండ్ల కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపినారు. జిల్లా కార్యదర్శి శ్యామ్ సుందర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ఈ సమ్మెకు మద్దతుగా భోజన విరామ సమయంలో జరుగు ఈ నిరసన కార్యక్రమం లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# మాకు న్యాయం చేయండి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** అత్యాశకు పోయి లక్షకు రెండు లక్షల బంగారం ఇస్తామని ఆశ చూపిస్తే లక్షల రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా ఇచ్చి మోసపోయామని మోసం చేసిన వారిపై కేసు నమోదు చేసి మాకు న్యాయం చేయాలని పెదకాకాని గ్రామానికి చెందిన పలువురు గోల్డ్ స్కాం బాధితులు మంగళవారం పెదకాకాని పోలీసులకు ఫిర్యాదు చేశారు ఇళ్లల్లో మగవారితో సంబంధం లేకుండా కొన్ని నెలల పాటు జరిగిన ఈ వ్యాపారంలో పెట్టుబడి ఒక కోటి 30 లక్షలు కి వెళ్ళిన తర్వాత తాము మోసపోయామని మహిళ బాధితులు మీడియా ముందు వాపోయారు వివరాల్లోకి వెళితే పెదకాకాని గ్రామానికి చెందిన గుల్జారుకు అదే గ్రామానికి చెందిన మరో మహిళా ద్వారా పరిచయమైన నంబూరు గ్రామానికి చెందిన మాధురి అనే మహిళ బ్యాంకు వేలంపాటలో తక్కువ మొత్తానికే ఎక్కువ బంగారం వస్తుందని నమ్మబలకటంతో గుల్జార్ తొలిగా మూడు లక్షల రూపాయలు మాధురికి ఇచ్చినట్లు దానికి ఆరు లక్షల విలువ చేసే బంగారాన్ని ఇచ్చినట్లు గుల్జార్ తెలిపారు ఒకటికి రెండు రెట్లు లాభం వస్తుందని భావించిన గుల్జార్ తిరిగి మళ్ళీ ఆరు లక్షలు కట్టగా 12 లక్షల బంగారం అందజేసిందని ఇలా వ్యాపారం బాగా లాభసాటిగా ఉండటంతో గుల్జార్ తన ఇంటిని తాకట్టు పెట్టి కొంత నగదు మరి కొంతమంది మహిళలు చేత ఒకేసారి 60 లక్షలు కట్టించడంతో 60 లక్షలకు ఒక కోటి 20 లక్షల విలువ చేసే బంగారం రావాల్సి ఉండగా ఇంకా బంగారం చేతికి రాలేదని బ్యాంకు మేనేజర్ చనిపోయాడని మాధురి తెలిపిందని ఇలా కొంతకాలం తర్వాత డబ్బులు కట్టిన బాధితులు ఒత్తిడి చేయడంతో బాధితులు మాధురి దగ్గరికి వెళ్లి అడగడంతో ఆమె తండ్రి రైల్వే ఎంప్లాయ్ కావడంతో మీ డబ్బుకు నేను హామీ ఇస్తానని కొన్ని చెక్కులు నోట్లు ఇచ్చినట్లు గుల్జారు తెలిపారు ఇప్పుడు కట్టిన దానికంటే మరో 60 లక్షలు కడితే తిరిగి మొత్తం ఇప్పిస్తానని నమ్మబలికి మొత్తం ఒక కోటి 35 లక్షలు కట్టించుకొని మాధురి నంబూరు గ్రామం నుంచి నివాసం మార్చి కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం వెళ్లినట్లు దీంతో తాము మోసపోయామని బాధితులు భావించి ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# పదవ తరగతి విద్యార్థుల బోధనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు



**– జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష**

**గుంటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతిలో చదువులో వెనుకబడిన విద్యార్థుల కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించేందుకు గుంటూరు నగరంలోని నగరపాలక సంస్థ పరిధిలో గల పట్టాభిపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల, రైలు పేటలో గల గొలుసు కొండల రావు, నాంచారమ్మ బాలికల ఉన్నతపాఠశాల, ఏటి అగ్రహారం లోని ఎస్ కె బీఎం ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హాస్టల్స్ ను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష పరిశీలించారు. వాటిలో గల సౌకర్యాలు, భోజనం వసతుల, అన్ని సబ్జెక్టుల ప్రత్యేక శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయుల విషయముపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా నిరంతరం పర్యవేక్షించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు.ప్రత్యేక ప్రణాళికను ఉపాధ్యాయులు తయారు చేసుకొని హాస్టల్లో ఉండి చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థులందరూ పాస్ అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రణాళిక ప్రకారము చదివించాలని ఈ విషయంలో ఎటువంటి రాజీ పడవద్దు అని, నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ విషయంలో తేడా వస్తే సహించేది లేదని అందరూ సమిష్టి కృషితో మన గుంటూరు జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు నిరంతరము పర్యవేక్షణ ఉండాలని ఉప విద్యాశాఖ అధికారు లను, డి సిఈ బి సెక్రటరీ సెక్రెటరీ, మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

# బీసీ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి, విద్యా బోధన

- రాష్ట్రంలో 142 మంది కమాటి, కుక్ ల నియామకానికి ఉత్తర్వులు
- 1300 మంది శానిటేషన్ వర్కర్లను నియమించబోతున్నాం
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- అధికారుల సమీక్షలో మంత్రి సవిత వెల్లడి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా, భోజన, వసతి సౌకర్యాలు కల్పించేలా సంక్షేమ శాఖ అధికారులు నిబద్ధతతో బాధ్యతగా విధులు నిర్వహించాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశించారు. మంగళవారం స్థానిక గుంటూరు వైద్య కళాశాల ఎదుట ఉన్న ఏపీఎన్జీవో కల్యాణ మండపం లో రాష్ట్ర వెనుకబడిన తరగతులు, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ డైరెక్టర్ మల్లికార్జున, ఎక్స్ అఫిషియల్ సెక్రటరీ సత్యన్నారాయణ ప్రాంతీయ జిల్లాల బీసీ సంక్షేమ అధికారులు,సహాయ బీసీ సంక్షేమ అధికారులు, వసతి గృహా సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వసతి గృహాల నిర్వహణ, రాబోయే టెన్త్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనపై ప్రాంతీయ జిల్లాలైన గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, వెస్ట్ గోదావరి, ప్రకాశం, మార్కాపురం, ఎస్ పీ ఎస్ ఆర్ నెల్లూరు జిల్లాల వసతి గృహా సంక్షేమ అధికారులతో జిల్లాల వారీగా, వసతి గృహాల వారీగా మంత్రి సమీక్ష నిర్వహించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో సీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారు ఉత్తమమైన మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహాల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి సవిత మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెనుకబడిన తరగతుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బీసీ సంక్షేమ వసతి గృహాల్లో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గత ప్రభుత్వంలో ఉన్న రూ. 110 కోట్ల డైట్ చార్జీల బకాయిలు చెల్లించి బకాయిలు లేకుండా చేశామన్నారు.కొంతమంది సంక్షేమ అధికారుల నిర్లక్ష్యమైన పనితీరు వల్ల మొత్తం శాఖకే చెడ్డ పేరు తెస్తుందని అసంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 397 వసతి గృహాలకు రూ. 13.10 కోట్లతో , జిల్లాలోని మినరల్ ఫండ్స్ దాదాపు రూ. 30 కోట్లతో మరమ్మత్తులు, మరిన్ని మౌలిక సౌకర్యాల కోసం ఎస్ఎఎస్సీఐ నిధులు రూ. 20 కోట్లు కేటాయించమన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా రూ. 20 కోట్లతో యూపీఎస్ లు, సురక్షితమైన తాగునీరు కోసం రూ. 15 కోట్ల తో ఆర్వో ప్లాంట్లు, రూ. 6 కోట్లతో దోమల నివారణకు చర్యలు, అలాగే 971 మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రారంభించామన్నారు. కిచెన్లలలో రూ. 20 కోట్ల తో వంట సామాగ్రిని, భద్రత కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు వసతి గృహాల్లో పరిశుభ్రత కోసం 1300 మంది శానిటేషన్ వర్కర్లను, విద్యార్థులకు అనుగుణంగా కామటి, కుక్ లను నియమించుకునేందుకు 142 అదనపు పోస్టను మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారులకు వాహనాల అలెవెన్సులు అందిస్తున్నామన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలలకు రూ. 500 కోట్ల తో 10 నూతన భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. వసతి గృహాల్లోని పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా వార్డెన్లు విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ స్లో లెర్నింగ్ విద్యార్థులకు మరింత శిక్షణ అందించాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో జరుగుతున్న సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ వసతి గృహాల్లో మెను అమల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా బిసి సంక్షేమ అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు వసతి గృహాలను నిరంతరం తనిఖీ చేసి, సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఎక్స్ అఫిషియల్ కార్యదర్శి సత్యన్నారాయణ రాజు మాట్లాడుతూ పబ్లిక్ పెర్సెప్షన్ వసతి గృహాల మరింతగా మెరుగుపర్చుకోవాలి. నెగిటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిన అంశాలను వెంటనే సరిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.బీసీ సంక్షేమ శాఖ మినిస్ట్రీయల్ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్ ను మంత్రి సవిత ఆవిష్కరించారు మంత్రి ని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో వెనుకబడును తరగతుల సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ మాధవి లత, జాయింట్ డైరెక్టర్లు శ్రీధర్ రెడ్డి, రాజు, గుంటూరు జిల్లా బీసీ సంక్షేమ అధికారి మయూరి, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, వెస్ట్ గోదావరి, ప్రకాశం, మార్కాపురం, ఎస్ పీ ఎస్ ఆర్ నెల్లూరు జిల్లాల బీసీ సంక్షేమ అధికారులు, సహాయ బీసీ సంక్షేమ అధికారులు, వసతి గృహా సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.




# హిందువుల మనోభావాలను గాయపర్చడం సరికాదు

**ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం అబద్ధాలు మానుకోవాలి**

**–ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు**



**మంగళగిరి మేజర్ న్యూస్ :** తిరుమల లడ్డూ వ్యవహారంతో చంద్రబాబు రాజకీయాలు పరాకాష్టకు చేరుకున్నాయని, రాష్ట్రాన్ని రావణకాష్టం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డివిఆర్), మాజీ అప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావులు ధ్వజమెత్తారు. మంగళగిరి మండలం ఆత్మకూరు బైపాస్ రోడ్డు వద్ద వున్న వైఎస్సార్సీపీ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం తిరుమల లడ్డూ వ్యవహారంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో సహా కూటమి నాయకులు తిరుమల లడ్డూ కల్తీ పేరుతో భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా లేక వాటి నుండి ప్రజల దృష్టి మరల్చడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిసిందని వ్యాఖ్యలు చేసి ఆలయ ప్రతిష్టను దిగజార్చేలా చేశారని మండిపడ్డారు.సిబిఐ,సిట్ ఛార్జిషీట్లో తప్పని తేల్చినా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.అబద్ధాన్ని నిజం చేయడమే లక్ష్యంగా మరిన్ని తప్పులు చేస్తున్నారని విమర్శించారు. దేవుడ్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయవద్దని సూచించారు. ఎవరైనా ప్రభుత్వంపై మాట్లాడితే వారిపై కేసులు పెట్టి జైల్లో పెట్టడం అలవాటైపోయిందని విమర్శించారు. సిబిఐ ఛార్జిషీటులో పొందుపరిచిన బోలేబాబా డైరీకి కూడా చంద్రబాబు సిఎంగా ఉండగానే టిటిడికి అనుమతి లభించిందని గుర్తుచేశారు. విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్లు ప్రభుత్వాన్ని కోరితే దానిని దాటవేస్తూ మరో స్టోరీ క్రియేట్ చేస్తున్నారని ఆరోపించారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా మాట్లావద్దని సాక్షాత్తూ సుప్రీంకోర్టు చెప్పినా ఈ ప్రభుత్వం అలాగే మాట్లాడడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలను తప్పుదారి పట్టించేందుకు ఇలాంటి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని రోజుకో రకంగా ప్రచారం చేస్తూ ప్రజల ఆలోచనలను పక్కదారి పట్టించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను సంబంధించిన సున్నితమైన అంశంపై రాజకీయాలు చేస్తూ లబ్ధిపొందాలనుకోవడం సిగ్గుచేటన్నారు.ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం అబద్దాలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజలు బుద్ధిచెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

- కొత్తపేట పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించండి
- శ్మశాన వాటికల అభివృద్ధి చేపట్టండి
- నగర కమిషనర్ ను కలిసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని నగర కమిషనర్ అశోక్ మయూర్ ను ఎమ్మెల్యే నసీర్ కోరారు. మంగళవారం నగర మున్సిపల్ కార్యాలయంలో మేయర్ అశోక్ మయూర్ ను ఎమ్మెల్యే నసీర్ కలిశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకెళుతుందని తెలిపారు. ఈ క్రమంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వీటి మంజూరుకు సహకారం అందించాలని కోరారు. నగరంలో ఎన్టీఆర్ విగ్రహం, గౌతు లచ్చన్న, ఎన్జీ రంగా, అబ్దుల్ కలాం విగ్రహాల వద్ద ఐలాండ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. పాత గుంటూరు, డీఎస్ నగర్ శ్మశాన వాటికల్లో అభివృద్ధి చేయాలని విన్నవించారు. బొంగరాలబీడు కబేళా సెంటర్లో ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆనందపేట, బి ఆర్ స్టేడియం వాటర్ ట్యాంకుల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఆటోనగర్లో వ్యాపార కార్మికుల సంఖ్య పెరుగుతుండడంతో ఆ ప్రాంతానికి నీటి కలెక్షన్లు అందుబాటు ధరలో ఉంచాలన్నారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. ఆటో నగర్ లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలన్నారు.

## ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ప్రారంభించిన ఎస్సై పవన్



**మాచవరం మేజర్ న్యూస్ :** శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి వారి 21 కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఎడ్ల బలప్రదర్శన పోటీలు మాచవరంలో మంగళవారం ఎస్సై పవన్ ప్రారంభించడం జరిగింది. మొదటి రోజు పాల పళ్ళు విభాగంలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు15 ఎడ్ల జతలు హాజరయ్యాయి. మొదట బహుమతి 20వేలు రూపాయలు రెండో బహుమతి 15వేలు మూడో బహుమతి 12వేలు, నాలుగో బహుమతి 10వేలు, ఐదో మమత 8వేలు, ఆరో బహుమతి 6వేల రూపాయలు ఏడవ బహుమతి 5వేలు రూపాయలు తోపాటు షీట్లు అందజేయటం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## బిర్యానీ హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో బిర్యానీ హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 10 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నగర వ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. రోజులు తరబడి ఫ్రిడ్జలలో నిల్వ ఉంచిన మాంసాహారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు లక్ష్మీపురం ప్రాంతంలోని బిస్మిల్లా హోటల్లో సుమారు 50 కేజీల చికెన్, మటన్, ఫిష్ మాంసాహారం నిల్వ ఉంచినట్లు గుర్తించి సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న మాంసాహారంపై ల్యాబ్ పరీక్షలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘన నిర్ధారణైతే సంబంధిత హోటళ్లపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పష్టం చేశారు. ఆహార నాణ్యత, ప్రజారోగ్య భద్రతకు భంగం కలిగించే విధంగా వ్యవహరించే హోటళ్లపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## ప్రశ్నిస్తే కేసులు పెడతారా?

- కేసులు పెడితే భయపడతాం అనుకుంటున్నారా ?
- కూటమి కుట్రలపై ప్రజలందరూ తిరగబడే రోజులు వస్తున్నాయి?
- సాధారణ పోస్టులకు కూడా ఎస్సీ మహిళను వేధిస్తున్నారు
- వైయస్సార్ సిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పాలకుల లోపాలపై సాధారణంగా ప్రశ్నిస్తూ పోస్టులు పెడితే ఎస్సీ మహిళపై కూడా అక్రమ కేసులు పెడుతున్నారని, తప్పుడు కేసులు పెడితే భయపడే ప్రసక్తే లేదని సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తిరుపతి కల్తీ లడ్డు విషయంలో కూటమి ప్రభుత్వం వాదనలు అవాస్తమైన తేలటంతోనే తప్పుడు కేసులు దిగుతుందన్నారు. గుంటూరులో అంబటి పై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని, లడ్డు విషయం కోర్టులో ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన సెంటర్లో అనధికార ఫ్లెక్సీలు వేసిన వారిపై పోలీసులు,చట్టం ఎందుకు చర్యలు తీసుకోవట్లేదో చెప్పాలన్నారు. లడ్డు విషయంలో తప్పుడు ఆరోపణలు, రాద్ధాంతం చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని ఆయన ఆరోపించారు. పట్టణ మహిళా అధ్యక్షురాలు కె స్వాతి మాట్లాడుతూ జెండా వందనాని కి సమయం లేదా అంటూ నియోజవర్గ నాయకులను ప్రశ్నించినందుకు, ఎస్సి నేతల మనోభావాలు దెబ్బ తీశానని ఆరోపణలతో నాపై తప్పుడు కేసు పెట్టారని ఇది సరైనది కాదని ఆమె అన్నారు. రాజకీయపరమైన అంశాల కు సంబంధించిన పోస్టులపై కౌంటర్లు, పోస్టలు పెట్టటం, ప్రశ్నించడం చేయాలే తప్ప ఇలా తప్పుడు కేసులు పెట్టడం వేధించటం, చేస్తున్నారన్నారు. నియోజవర్గ కూటమి నాయకులు చేస్తున్న వేధింపులకు, తప్పుడు కేసులకు పార్టీ సమన్వయకర్త గజ్జల సుదీర్ భార్గవ్ రెడ్డి, లీగల్ సెల్ నాయకులు తనకు అండగా ఉన్నారని ఆమె వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు పటిష్ట బందోబస్తు

### - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** అసెంబ్లీ సమావేశాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ తో అసెంబ్లీ సమావేశాల బందోబస్తును గురించి ఎస్పీ తుళ్లూరు డిఎస్పీ కార్యాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. బందోబస్తుకు హాజరయ్యే ప్రతి ఒక్క పోలీస్ అధికారి తనకు కేటాయించిన విధులను శక్తి వంచన లేకుండా నిర్వహించేందుకు తమకు కేటాయించిన సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు తమ విధి నిర్వహణ ప్రదేశంలో ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు వెంటనే కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సమాచారం అందించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వెలగపూడి సచివాలయంలో బుధవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చేపట్టే బందోబస్తు విధులపై, తుళ్లూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్సైలు మరియు పై స్థాయి పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ సమన్వయ సమావేశం నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... వీవీఐపీ మరియు వీఐపీలు హాజరయ్యే అసెంబ్లీ సమావేశాలు అత్యంత సున్నితమైనవని, కావున ఈ బందోబస్తు విధులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అత్యంత అప్రమత్తతతో నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణలో దృఢంగా వ్యవహరించడమే కాకుండా, అసెంబ్లీకి హాజరయ్యే ప్రముఖులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి సెక్టార్కు కేటాయించబడిన పోలీస్ అధికారులు తమ విధులపై, విధి నిర్వహణ ప్రదేశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, తమకు కేటాయించిన సిబ్బందితో పాటు పక్క సెక్టార్ల అధికారులతో సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. సచివాలయానికి వీవీఐపీ, వీఐపీలు రాకపోకలు సాగించే మార్గాలను ముందుగానే క్లియర్గా ఉంచి, ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్లపై అక్రమ పార్కింగ్ లేకుండా నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. అసెంబ్లీ సమావేశ మందిరానికి వీవీఐపీ, వీఐపీలు, మీడియా ప్రతినిధులు మరియు సందర్శకులు ప్రవేశించే అన్ని గేట్లకు డిఎస్పీ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించడం జరిగిందని, సంబంధిత అధికారులు తమకు కేటాయించిన గేట్ల ద్వారా మాత్రమే ప్రవేశాన్ని అనుమతించాలని స్పష్టం చేశారు. వాహనాల పార్కింగ్ ప్రాంతాలలో పోలీసులు అప్రమత్తంగా ఉండి, వాహనాలను సక్రమంగా పార్కింగ్ చేయిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని చెప్పారు. బందోబస్తు విధులకు హాజరయ్యే పోలీస్ అధికారులు మరియు సిబ్బంది శుభ్రమైన యూనిఫాం ధరించి, తప్పనిసరిగా ఐడీ కార్డులు కలిగి ఉండాలని, లాఠీలు, విజిల్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, అలాగే బాడీ వోర్న్ కెమెరాలు ధరించాలని ఆదేశించారు. రేపు అసెంబ్లీ సమావేశాల ప్రారంభ దినం కావున, రాష్ట్ర గవర్నర్ సమావేశాలకు హాజరవుతారని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంకట పాలెం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ ఇద్దరు వీవీఐపీల పర్యటనలను దృష్టిలో ఉంచుకొని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా బందోబస్తు మరియు భద్రత ఏర్పాట్లు అత్యంత పటిష్టంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అదనపు ఎస్పీలు ఏటీవీ రవికుమార్, ఏ. హనుమంతు, తుళ్లూరు డిఎస్పీ మురలీకృష్ణ , ఎస్బీ డిఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్, తుళ్లూరు సీఐ శ్రీనివాసరావు ఇతర డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.